






# RK అగ్ని న్యూస్


The Power Of Truth

9441533080 - 8309890844

నవంబర్ : 17 శుక్రవారం సంపుటి : 27 సంచిక : 255


# బాబు ష్యూరిటీ .. భవిష్యత్తు గ్యారంటీతో దూసుకుపోతున్న కందుల

- అరాచక జగన్ పాలనకు చరమగీతం పాడాలంటూ ప్రజల్లోకి....



2లో

# జనసేన తో కలిసి బరిలోకి...

## - జనం మదిని తాకిన టీడీపీ జనసేన పొత్తు



2లో

(అగ్ని న్యూస్, మార్కాపురం) 2024వ సంవత్సరంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేనతో కలిసి బరిలోకి దిగనుంది. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత, వ్యతిరేక పార్టీల ఓట్లు చీలకుండా జనసేనతో పొత్తు, టిడిపికి కలిసివచ్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మార్కాపురం నియోజక వర్గంలో టిడిపి, జనసేన నాయకులు ఉమ్మడి సమావేశం నిర్వహించడం పార్టీ

## మొదటి పేజీ తరువాయి

# బాబు ష్యూరిటీ .. భవిష్యత్తు గ్యారంటీతో

## దూసుకుపోతున్న కందుల





(అగ్ని న్యూస్, మార్కాపురం):ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి దూకుడు పెంచుతున్నారు.అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలన పై ఒంటి కాలుమీద యుద్ధానికి సిద్ధమవుతున్నారు.బాబు షూరిటీ.., భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం పేరుతో జనాల గుండె తడుతున్నారు. రాష్ట్రంలో నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజలకు పీడపట్టిందని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఆపీడను వదిలించాల్సిన సమయం ఆసన్నమైంది అని అన్నారు.చంద్రబాబు నాయుడుకు పట్టం కట్టాలని, అపుడే రాష్ట్రానికి జగన్ పేరుతో పట్టిన చీడ,పీడ నాశనం అవుతుంది అని ప్రచారం నిర్వహించారు. ఆధారాలు లేకుండానే మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్టు చేశారు అని జనాలకు వివరించారు. జగన్ పాలనలో ప్రజల సొమ్ముకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు.మార్కాపురం లో భూమి దొంగలు కాపు కాసుక్కూర్చున్నారని, వారి ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు మీరంతా ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. టీడీపీ మేనిఫెస్టో లోని అంశాలు చదివి జనాలకు అర్ధం అయ్యేలా వివరించారు. మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి అయితే ప్రజల సొమ్ముకు, ప్రాణాలకు రక్షణ కరువవుతోంది అని జోస్యం చెప్పారు. మంచి పాలన కోసం చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ముఖ్యనేతలతో కలిసి కందుల నారాయణరెడ్డి నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. మార్పు కోసం..మన తలరాత మార్చుకోవడంకోసం కలిసి నడుద్దాం రండి అనికందుల ఇచ్చిన పిలుపు ఇప్పుడు జనప్రభంజనంగ మారుతోంది..!

---

# అయ్యప్పస్వాములకు అన్నదానం ప్రారంభం



అగ్ని న్యూస్,మార్కాపురం: శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి గుడి నందు గురువారం నుండి అయ్యప్ప మాలలు ధరించిన స్వాములకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు,మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి, వైకాపా యువనేత కెపి కృష్ణ మోహన్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడికాశీనాధ్ తదితరులు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.కార్యక్రమంలో సేవాసంఘం ప్రతినిధులు మల్లికార్జున, క్రిష్ణయ్య, పత్తి కృష్ణ, నారాయణాచార్యులు పాల్గొన్నారు.

# జనసేన తో కలిసి బరిలోకి...

### - జనం మదిని తాకిన టీడీపీ జనసేన పొత్తు




వర్గాల్లో కొత్త జోష్ నింపుతోంది. జనసేన మార్కాపురం ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ ఎన్నికల్లో దాదాపు 5 వేల ఓట్లు సంపాదించాడు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో జనసేన గ్రాఫ్ కూడా పెరగడంతో వారి ఓట్ల సంఖ్య కూడా పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మార్కాపురంలో గత ఎన్నికల్లో టిడిపికి వైసీపీకి మధ్య 18 వేల కోట్ల తేడా ఉంది. గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో అధికార పార్టీ పై వ్యతిరేకత టిడిపి పై కాస్త సానుకూలత ఏర్పడ్డది వాస్తవమేరని అందరూ అంగీకరించాల్సిందే. ఈ నేపథ్యంలో జరుగుతున్న సార్వత్రిక పోరు సాధారణంగానే టిడిపికి కాస్త సానుకూలమైన పవనాలు వీచేలా గోచరిస్తుంది. దీనికి తోడు జనసేన ఓట్ బ్యాంకు కూడా కలిసి రావడంతో టిడిపి బలం పెరుగుతుందనడంలో ఏమాత్రం సంశయం లేదు. ప్రతిపక్షాల ఓటు బ్యాంకు చిలకొండ ఒడిసి పట్టుకోవడం అధికార పార్టీ వ్యతిరేకతను సొమ్ము చేసుకోవడం ద్వారా టిడిపి ఎలాగైనా అధికరణకు రావాలనే ప్రయత్నాలు ఇప్పటినుండే ప్రారంభించింది.ఈ క్రమంలోనే మార్కాపురంలో సమావేశం నిర్వహించడం, సమావేశం విజయవంతం కావడం ఉభయ వర్గాల్లోనూ మంచి జోష్ నింపింది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా అధికార పార్టీకి చేదు అనుభవం మిగల్చాలని, టిడిపి జనసేనల అభ్యర్థి గెలిచి తీరాలని ఇరు పార్టీల నాయకులు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ క్రమంలోనే కందుల నారాయణరెడ్డి, ఇమ్మడి కాశీనాథ్ తో కలిసి వ్యూహాత్మక అడుగులకు సిద్ధం అవుతున్నారు. రాష్ట్రంలో జగన్ అరాచక పాలనపై జనం విసిగిపోయారు అని, దానిని సొమ్ము చేసుకోవడం ద్వారా విజయం సాధించాలనే తపన తో నాయకులు పావులు కదుపుతున్నారు. జనసేన నాయకుల ప్రకారం కూడా గతంలో కన్నా పార్టీకి ప్రజల్లో పట్టు పెరిగింది అని, టీడీపీ,జనసేన పొత్తు వల్ల ఇంకాస్త బలం స్వంతం అవుతుంది అని లెక్కలు కడుతున్నారు. అటు వైసీపీ,ఇటు టీడీపీ, జనసేన పార్టీ ల క్యాడర్...ఎవరి బలం వారికి ఉంది. గెలుపు ఓటములు నిర్ణయించే సాధారణ ఓటర్లు ఈ సారి జగన్ పాలనతో విరక్తి చెంది ఉన్నారని, ఉపాధ్యాయులు,ఉద్యోగులు కూడా అధికార పార్టీ కి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని టీడీపీ, జనసేన నాయకుల అంచనా. ఈ అంచనాలను జాగ్రత్తగా పరిశీలిస్తే.. గెలుపు గుర్రం ఎక్కేందుకు సిద్ధం కావాలని,అయితే ప్రజల్లోకి విస్తృతంగా వెళ్ళాలి అని అందుకు తగ్గట్టుగానే ఉమ్మడి కార్యాచరణ రూపొందించాలని నాయకులు సిద్ధం అవుతున్నారు. అరమరికలు లేకుండా పొత్తు పొడిస్తే.. ఉమ్మడి అభ్యర్థి విజయం తథ్యం అని జనం భావిస్తున్నారు.

---

# దివ్యాంగునికి ఆర్థిక సహాయం



అగ్ని న్యూస్, మార్కాపురం: తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఏకాశి రాముడు అనే దివ్యాంగునికి, మార్కాపురం పట్టణంలోని కమల స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థుల చేతులమీదుగా ఆర్థిక సహాయాన్ని ఏకాశి రాముడు కు అందజేశారు. ఏకాశి రాముడు అంగవైకల్యంతో ఉన్నప్పటికీ, పట్టుదల కృషి తోటి అనేక రంగాల్లో రాణిస్తూ పదిమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచాడు.చేతులు లేకపోయినా,కాళ్లతోనే మ్యూజికల్ డ్రమ్స్ వాయించడం, డాన్స్ వేయడం, బొమ్మలు గీయడం వంటి కలలో రాణిస్తూ పదిమందికి ఆదర్శప్రాయంగా ఉంటున్నారు.ఈసందర్భంగా ఏకాశి రాముడు మాట్లాడుతూ అంగవైకల్యం తన లక్ష్యానికి ఏమాత్రం అడ్డు కాలేదని, లక్ష్యం చేరేందుకు నిరంతరం కృషి చేశానని పేర్కొన్నారు. అన్ని అవయవాలున్న మీరు నాకన్నా గొప్పగా అనేక రంగాల్లో రాణించాలని స్ఫూర్తిని ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పుల్లయ్య తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు కార్యాచరణ పై కందుల కసరత్తు



అగ్ని న్యూస్, మార్కాపురం: బాబు షిరిడి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మార్కాపురం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి ప్రతి రోజు పట్టణంలోని వార్డుల్లో పర్యటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం నెహ్రూ బజార్ లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ యక్కలి కాశి విశ్వనాథం ఇంట ముఖ్య నాయకులతో కలిసి కాసేపు భవిష్యత్తు కార్యాచరణ పై సమీక్ష నిర్వహించారు. జనసేనతో కలిసి నడవడం, అధికార పార్టీ ఆగడాలను ఎండగట్టడం, దూరమైన వర్గాలను దగ్గర చేసుకోవడం, పార్టీ విజయానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన ఈ సమావేశంలో నాయకులతో కందుల సమాలోచన చేశారు. అనంతరం బాబు ష్యూరిటీ కార్యక్రమం చేపట్టగా, స్థానిక ప్రజల నుండి బ్రహ్మాండమైన స్పందన లభించింది. స్థానికులు కందులకు, హారతులు పట్టి స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని, చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని కందుల ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, మినీ మేనిఫెస్టో పత్రాలను అందజేస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున,జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ,నాయకులు యక్కలి కాశీ విశ్వనాథం, పరమేశ్వర్ రెడ్డి ,మహేశ్వర్ రెడ్డి, ఆలంపల్లి శ్రీనివాసులు, మర్రి కొండలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రెండవ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఏర్పాటు

- మంత్రి సురేష్



అగ్ని న్యూస్,త్రిపురాంతకం: యర్రగొండపాలెం నియోజక వర్గంలో మరొక వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రకటించారు.త్రిపురాంతకం మండల కేంద్రంలో వై పాలెం మార్కెట్ యార్డు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం జరిగింది. పాత పెట్రోల్ బంక్ నుండి సభా స్థలం వరకు కార్యకర్తలతో బారి ర్యాలీ నిర్వహించారు. మార్గం మధ్యలో వున్న అంబేద్కర్,వైయస్సార్,చంద్ర మౌళి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమము ప్రారంభించారు.మంత్రి సురేష్, జిల్లా చైర్ పర్సన్ బుచేపల్లి వెంకాయమ్మ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది.మంత్రి సురేష్ మాట్లాడుతూ వ్యవసాయానికి పెద్ద పీట వేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. త్వరలోనే నియోజక వర్గంలో 2వ మార్కెట్ యార్డు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. దీని విషయమై ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రితో చర్చించటం జరిగిందని అన్నారు.దీనిపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, ప్రతిపాదన కూడా పంపటం జరిగిందన్నారు. పచ్చిమ ప్రాంత సంజీవని అయిన వెలుగొండ ప్రాజెక్ట్ రెండవ టన్నల్ డిసెంబర్ లోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి వల్లనే సాధ్యం అన్నారు.జడ్పీ చైర్మన్ వెంకాయమ్మ మాట్లాడుతూ మహిళలకు సమాన హక్కులు కల్పించిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డి దే అని కొనియాడారు.సమాన హక్కు కల్పించారు అనే విషయం ఇక్కడే వున్న వైపాలెం మార్కెట్ యార్డ్ సభ్యులు చూస్తే అర్థం అవుతుందని ఆమె అన్నారు.రాజ్యాన్ని సమర్థవంతంగా పాలించ గల దమ్ము ధైర్యం వున్న ఒకే ఒక్క ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోలిరెడ్డి,కో కన్వీనర్ యల్లరెడ్డి,యం పిపి సుబ్బారెడ్డి,జడ్పీటిసి మకం జన్‌పాల్,గోపాల్ రెడ్డి, అన్ని మండలాల కన్విన్నర్లు, మండల అధ్యక్షులు, నాయకులు కార్యాకర్తలు పాల్గొన్నారు.

# ఆలయ విస్తరణ కోసం స్థలం కొనుగోలు









అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని నెహ్రూ బజార్ లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నందు ఉన్న దత్త మందిరం ( ధుని పక్కన ఉన్న ) ఖాళీ స్థలాన్ని ఆలయ విస్తరణ కోసం కొనుగోలు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.సుమారు 240 చదరపు గజముల విస్తీర్ణం గల స్థలమును టంగుటూరి మల్లికార్జునరావు,ఆరవీటి నారాయణ,సుగ్రీవు గురునాథం ల వద్ద నుండి గజం 30 వేల రూపాయల ప్రకారం కొనుగోలు చేసినట్లు ఆలయ కమిటీ కార్యదర్శి గోపాలుని హరిహరరావు తెలిపారు. ఈ స్థలంలో పెద్ద హాల్ నిర్మాణం జరిపి నిత్య అన్నదానం, శివపార్వతుల కళ్యాణం, శివాలయం తరపు జరుగు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, బాబా మందిర కార్యక్రమంలు నిర్వహించుటకు సంకల్పించామని ఆయన తెలిపారు. ఒక గజం 30 వేల రూపాయల ప్రకారం నిర్ణయించడం జరిగినదని,భక్తులు ఒక గజమునకు మించి వారి శక్తానుసారం స్థల దాతలుగా విరాళం సమర్పించి, సాయినాధుని, చంద్రమౌళీశ్వర స్వామి వారి అనుగ్రహం పొందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా స్థల విక్రయ దారులను స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పేరం సత్యనారాయణ, కోశాధికారి నాగరాజు, ఉపాధ్యక్షుడు రామడుగు గోపి తదితరులు పాల్గొన్నారు.


Happy Birthday
KNR
NOV 17
మా ప్రియమైన మాజీ శాసన సభ్యులు
టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్
శ్రీ కందుల నారాయణ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ ఏరువ వెంకట నారాయణ రెడ్డి
35 వ బ్లాక్ కౌన్సిలర్ , మార్కాపురం
శ్రీ నాలి కొండయ్య యాదవ్
33 వ వార్డు కౌన్సిలర్, మార్కాపురం


టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్
శ్రీ కందుల నారాయణ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు
షేక్ గఫార్
మాజీ కౌన్సిలర్ , మార్కాపురం
మస్తాన్
టిడిపి నాయకులు, మార్కాపురం
ఇబ్రహీం
టిడిపి నాయకులు, మార్కాపురం
షేక్. సుభాని
నియోజకవర్గం TNSF అధ్యక్షుడు
మార్కాపురం యూత్ ప్రెసిడెంట్
గులాబ్ ఖాన్
టిడిపి నాయకులు, మార్కాపురం
షేక్. అన్వర్
మాజీ కౌన్సిలర్ , మార్కాపురం
షేక్. వలి ( పెయింట్ షాప్ )
టిడిపి నాయకులు, మార్కాపురం
షేక్. బుజ్జి
29 వ వార్డు ఇన్‌చార్జ్
జిలాని
టిడిపి నాయకులు, మార్కాపురం
షాకీర్
టిడిపి నాయకులు, మార్కాపురం
వలి ( కార్ ట్రావెల్స్ )
టిడిపి నాయకులు, మార్కాపురం
షేక్. షరీఫ్
టిడిపి నాయకులు, మార్కాపురం


5
Happy Birthday to you!
నిత్యం జనం వెంటే వుంటూ
జనంగుండెల్లో సుస్థిర
స్థానాన్ని పదిలం చేసుకున్న
మా ప్రియతమ డైనమిక్ లీడర్
టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్
శ్రీ కందుల నారాయణ రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
మాలపాటి వెంకట రెడ్డి ( మొద్దు )
మాజీ ధర్మకర్త, శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానం, మార్కాపురం

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే..

# మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలి


అగ్ని న్యూస్, పెద్దారవీడు: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే తిరిగి జగన్మోహన్ రెడ్డి ని గెలిపించుకోవాలని మండల వైసీపీ కన్వీనర్ పాలి రెడ్డి కృష్ణారెడ్డి, జడ్పీటిసి ఏరువ చలమా రెడ్డి, అన్నారు.గురువారం గొబ్బురు సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ నంద ర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయం పరిధిలో ఇప్పటివరకు రూ.18 కోట్ల అభివృద్ధి ఫలాలు ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందినట్లు చెప్పా రు. ఏ ప్రభుత్వంలో కూడా ఇంత పెద్దఎత్తున సంక్షే మాన్ని అందించలేదన్నారు. సంక్షేమ పథకాలు కొనసా గాలన్నా, రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందాలన్నా జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారుఅనంతరం గడప గడపకు తిరిగి ప్రజలకు జగనన్న ప్రభుత్వంలో పథకాల ద్వారా కలిగిన లబ్దిని వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. సహ పంక్తి భోజనం చేసి వడ్డరపు వెంకట రామయ్య రాత్రికి ఇంట్లో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ యాదవ్,మండల సచివాలయం కన్వీనర్ ఏరువ వెంకటేశ్వర్లు రెడ్డి, వైస్ ఎంపీపీ గుండా రెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి,సర్పంచ్ లు పొందుగుల వెంకట రెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రెల రమణ రెడ్డి, వైసీపీ నాయకులు వల్లెల ఈశ్వర్‌రెడ్డి,వెన్న పెద్ద పోలి రెడ్డి,మండల సోషల్ మీడియా కన్వీనర్ శౌంతి నాగార్జున రెడ్డి, పాల్గొన్నారు...






# కలెక్టర్ ఆర్డర్ బేఖాతర్

- న్యాయం జరగకపోతే ఉద్యమం తప్పదు
- బీజేపీ నాయకులు సుబ్బారెడ్డి






అగ్ని న్యూస్, కొనకనమిట్ల: పీఓటి యాక్ట్ కింద పట్టా రద్దు చేయాలని సాక్షాత్తు కలెక్టర్ ఆదేశించినా ఆ ఆదేశాలు బుట్టదాఖలు అయ్యాయని బీజేపీ నాయకులు సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం తువ్వపాడు విఆర్ఓ గా పనిచేసిన లక్ష్మీ రెడ్డి గతంలో తువ్వపాడు రెవెన్యూ పరిధిలో కళ్ళం కోటేశ్వర రెడ్డి అనే వ్యక్తి భూమిని అక్రమంగా కుమార్తె,భార్య పేరు మీద ఆన్లైన్ చేయించుకొని పాస్‌పుస్తకాలు మంజూరు చేయించుకున్నాడు. కోటేశ్వరరెడ్డి తన గోడు వెంటనే కలెక్టర్ కి వివరించగా ,కలెక్టర్ విచారించి, ఈ భూమిని విఆర్వో లక్ష్మీరెడ్డి అక్రమంగా ఆన్లైన్ చేయించుకున్నారని , వెంటనే పిఓటి ఆక్ట్ కింద రద్దు పరచమని , కందుకూరు సబ్ కలెక్టర్ అపరాజిత సింగ్ కు ఆదేశాలు ఇచ్చారు. ఆమె వెంటనే పి ఓ టి యాక్ట్ కింద రద్దు చేశారు కానీ, లక్ష్మీ రెడ్డి, కొనకనమిట్ల మండలం లోనే ప్రస్తుతం విఆర్ఓ గా పనిచేస్తూ కలెక్టర్ ఆర్డర్ ను ధిక్కరించి మళ్లీ సాగు చేస్తూ ఉన్నాడని సుబ్బారెడ్డి ఆరోపించారు.అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేకుంటే బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

---

## పెదారికట్లలో జగనే ఎందుకు కావాలంటే..



అగ్ని న్యూస్,కొనకనమిట్ల:కొనకనమిట్ల మండలంలో పెదారికట్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమము గురువారం నిర్వహించారు.ముఖ్య అతిథిగా యంపిపి మోరబోయిన మురళి కృష్ణ, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడు కొండలు పాల్గొన్నారు. ప్రజలకు మరింత మంచి చేయడానికి మరోసారి వైఎస్ఆర్సీపీ అధికారం లోకి రావాలన్నారు. అందుకే వై ఏపీ నీడ్ జగన్ అనే కార్యక్రమము ద్వారా మరింత చేరువ కానున్నది మన ప్రభుత్వము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మోర శంకర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ సూరవరపు వెంకటరెడ్డి, మాజీ యంపిపి ఉడుముల రామనారాయణ రెడ్డి, సర్పంచ్ బొజ్జా చెంచయ్య, యంపిటిసి రసూల్ ,నోడల్ అధికారి రావూరి జనార్ధన్, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్లరావు, మండల వికలాంగుల విభాగం అధ్యక్షుడు నుసుం బాలచంద్రుడు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఇంటి ఇంటికి తిరిగి ప్రజల అభిప్రాయ సేకరణ చేశారు.

---









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)